

కడెం ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 09 సెప్టెంబర్ 2025 పేజీలు : 12



## స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం

ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహాలు

కలెక్టర్ అభిలాష అభినవ్.

వార్త 2లో

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్న అధికారులు





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)

త్వరలో గ్రామపంచాయతీ లతోపాటు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సాంకేతికాలు వెలబడుతున్న తరుణంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమవుతుంది. అందు కు సిద్ధమవుతున్నారు. ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్న దృ ష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశా ల మేరకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి.గ్రామ పం చాయతీ, స్థానిక సంస్థల ఎన్ని కల - 2025 ని ర్వహణ పై వివి ధ రాజకీయ పార్టీల ప్రతినిధు ల తో జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయంలో సోమ వారం ప్రత్యేక సమావేశం అ య్యారు. పోలింగ్ కేంద్రాలు , ఓటర్ జాబితా పై సమీక్ష సమా వేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మే రకు సమావేశాలు నిర్వహించ డం జరుగుతుందని, వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రా లు ప్రచురణ పై ఓటర్లు జాబి తా, పోలింగ్ కేంద్రాల ముసా యిదా జాబితా పై చర్చించా రు. మండలస్థాయి లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశాలు నిర్వహించ డం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి,డిపిఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీ ల ప్రతి నిధులు, తదితరులు పాల్గొ న్నారు.

## ఎన్నికల ముసాయిదా పై అఖిలపక్ష సమావేశం.

బోథ్ సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)

జడ్పిటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ముసాయిదా ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితాలపై సోమవారం బోథ్ ఎంపీడీఓ రమేష్ తన కార్యాలయంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులు కరత్వడా గ్రామ పంచాయతీ లో కొనసాగుతున్న జీడిపల్లి గ్రామంలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. జీడిపల్లి నుండి కరత్వడా ఆరు కిలోమీటర్ల దూరం ఉందని తమకు అక్కడకు వెళ్ళి ఓటువేయడం దూరభారం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారని ఎంపీడీఓ దృష్టికి సమావేశానికి హాజరైన నాయకులు తీసుకెళ్లారు.



## అర్జీదారుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూగుప్తా

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)

ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ...మిగతా 2లో



## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వార్త 2లో



# అర్జీదారుల నుండి వచ్చిన దర ఖాస్తులను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)



సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమ వారం ప్రాజెక్టు అధికారి చాంబ ర్ లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు నుండి వచ్చిన అర్జీల ను స్వీకరించారు. ఆసిఫాబా ద్ మండలం ఆసిఫాబాద్ గ్రా మానికి చెందిన నిఖిల్ తనకు పై చదువులకై ల్యాప్ ట్యాప్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సోనాల మండ లం దేవునాయక్ తండా గ్రామా నికి చెందిన లక్ష్మణ్ తనకు ఏదై నా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్ట మం జూరు చేయాలని కోరుతూ అ ర్జీ సమర్పించారు. తాండూర్ మండలం గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకు ట్రైకర్ లో న్ కోరుతూ దరఖాస్తు అంద జేశారు. నార్నూర్ మండలం కొలం గూడ గ్రామానికి చెందిన జంగు తనకు టెంట్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించా రు. ఆసిఫాబాద్ మండలం హె ట్టి తండా గ్రామానికి చెందిన శుశీలా తనకి ఏదైనా ఉద్యోగం కల్పించామని అర్జీ. గాదిగూడ మండలం గాదిగూడ గ్రామానికి చెందిన శిరీష తనకి ఇళ్లు మం జూరు కోరుతూ, సిరికొండ మం దలం రాయిగూడ గ్రామానికి చెందిన తనకి ఏదైనా పాఠ శా లలో ఉద్యోగం కల్పించాలని అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజ లు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సంబం ధించిన సమస్యలు పరిష్క రిం చాలని దరఖాస్తులు అందజేశా రు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజా వాణిలో అందిన దరఖాస్తుల ను సంబంధిత అధికారుల సం బంధిత శాఖల సమన్వ యం తో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాల్గొ న్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహాలు**

**కలెక్టర్ అభిలాష అభినవ్.**






నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 8 ,( ప్రజాజ్యోతి ).

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డబుల్ ఓటర్లు ఉండకుండా చర్యలు చేపడతామని, ఒకరు ఒకటి కంటే ఎక్కువ కేంద్రాల్లో ఓటరుగా ఉన్నట్లయితే వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 4,49,302 మంది ఓటర్లు ఉన్నారని, వారి సౌకర్యార్థం 892 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్క బూత్‌లో 700%-%800 మందికి మించి ఓటర్లు ఉంటే అదనపు పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని పార్టీ ప్రతినిధులను కోరారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు లేవనెత్తిన అనేక అంశాలపై అధికారులు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు ఉండ్రాల ఎల్లయ్య తన దరఖాస్తులో జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన చకినారపు సావిత్రి తాను నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకుని కులాంతర వివాహం చేసుకున్నానని, కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, చెన్నూరు పట్టణంలోని శిశు మందిర్ వాడలో గల అంగన్వాడి లో అవకాశం ఉన్నందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండలం వెంకంపేట గ్రామానికి చెందిన బి. సమ్మయ్య తన కూతురుకు రెబ్బెన గురుకులంలో సీటు వచ్చిందని, నిరుపేద కుటుంబం అయిన తమకు ఆర్థిక స్తోమత లేనందున మంచిర్యాల జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఎంజాల కుమార్ మండలంలోని తాళ్ల గురుజాల శివారులో గల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గడ్ పూర్ గ్రామానికి చెందిన సోగల చందు తన కుమారుడు కోటపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలోచదువుతున్నాడని, రాకపోకలకు ఆర్థిక స్తోమత లేదని, తన కుమారుడికి హాజీపూర్ మండలం ముల్కల్ల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్య వేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన పట్టా భూమి ఆన్ లైన్ లో నిషేధిత భూమి జాబితాలో చూపిస్తుందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కు చెందిన ఆసంపల్లి చంద్రకళ తాను తన భర్త ఇద్దరు దివ్యాంగులమని, ఎలాంటి ఉపాధి ఆధారము లేదని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇండ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ మిషన్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పాల్గొన్నారు.



# కడెం ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

కడెం,సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):

కడెం ప్రాజెక్టు ఎగువ ప్రాంతా ల్లో కురుస్తున్న వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొన సాగుతుందని సోమవారం ప్రాజెక్టు అధికారులు తెలిపా రు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టు లోకి 2095 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు ఒక్క గేట్ ఎత్తి అవుట్ ఫ్లోగా 4885 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులు తున్నట్లు అధికారులు

తెలిపారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమ ట్టం 700 అడుగులు (4.699) టీఎంసీలు కాగ ప్రస్తుత నీటి మట్టం 698.750 అడుగులు (4.384) టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు ప్రవాహ ప్రాంతాలకు వెళ్లకూడదని అధికారులు సూ చించారు.

# లయన్స్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**ఖానాపూర్ సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి)**

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ హై స్కూల్ లో పనిచేస్తున్న మ్యాథ్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కు ఖానాపూర్ అన్నదాత లైన్స్ క్లబ్ సిఫారసు మేరకు లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రతి యేడు ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే ప్రతిష్టాత్మకమైన అవార్డును ఈ సంవత్సరం నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు దక్కింది హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి కె.లక్ష్మి నారాయణ, గవర్నర్ ఏ.అమర్నాథ్ ల చేతుల మీదుగా 2025 అవార్డును అందుకొని సన్మానింపబడ్డారు.జ్ఞాపిక ను అందుకున్నారు. జాడి శ్రీనివాస్ గత ఎనిమిది సంవత్సరాలుగా ఆయన తర్ఫీదు లో 800 మంది విద్యార్థులు ఎన్. ఎం.ఎం.ఎస్ ఉపకారవేతనాలు, ప్రతి సంవత్సరం ఐ.ఐ.ఐ.టి సీట్లు సాధించడం, ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించటం, సెలవులు తీసుకోకపోవటే కాకుండా సెలవు దినాల్లో కూడా పనిచేయటం లాంటి ఉత్తమ లక్షణాలను



పరిగణలోకి తీసుకొని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి.బాబురావు, ఉప గవర్నర్లు కె.విజయలక్ష్మీ , డి.నర్సింహారావు, టీచర్స్ హానరింగ్ కార్యదర్శి కె.ప్రతాప్ రెడ్డి జిల్లా చేర్ పర్సన్ కె.వెంకటేశ్వర్లు, ఖానాపూర్ క్లబ్ అధ్యక్షులు సాదుల వెంకట స్వామి, కార్యదర్శి రచమల్ల రాజశేఖర్, కోశాధికారి పిసరా రాంచంధర్ తదితరులుపాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన కలెక్టర్

### ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 8 ,( ప్రజాజ్యోతి ).**





ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులతో సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పటికే జిల్లాలో 98 శాతం మొక్కలు నాటినట్లు చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ విద్యాసంస్థల్ని సందర్శించాలని ఆదేశించారు. వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న అధికారులందరినీ ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈనెల 10వ తేదీన జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన ఉందని, అధికారులంతా తమ తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, వివిధ శాఖల అ పాల్గొన్నారు.

# తెలంగాణ సీపి గెట్ ఫలితాల్లో దీక్ష డిగ్రీ విద్యార్థి అపూర్వ విజయం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 8 ,( ప్రజాజ్యోతి ).**

ఈరోజు విడుదలైన తెలంగాణ సిపి గెట్ ఫలితాల్లో నిర్మల్ దీక్ష డిగ్రీ కళాశాల విద్యార్థి వంశీకృష్ణ కంప్యూటర్ సైన్స్ విభాగంలో రాష్ట్రస్థాయి ఐదవ ర్యాంకు సాధించాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ మంగ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వంశీకృష్ణ ఇటీవలే నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక దీక్ష డిగ్రీ కళాశాలలో ఎంపీసీఎస్ కోర్సు పూర్తి చేశాడు తర్వాత కష్టపడి చదివి ఇంతటి విజయం సాధించినందుకు సంతోషంగా ఉందని శ్రీధర్ అన్నారు ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ చెన్నాడి వెంకటరెడ్డి వంశీకృష్ణను అభినందిస్తూ వంశీకృష్ణ కృషి ,కష్టపడే గుణం భవిష్యత్తులో ఒక మంచి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఎదగడానికి ఉపయోగపడతాయని అన్నారు. అలాగే కళాశాలలో



కంప్యూటర్ సైన్స్ బోధించిన అధ్యాపకుడు లక్ష్మన్ ను వెంకటరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చిన్నాడి వెంకట్ రెడ్డి కళాశాల ప్రధానాచార్యులు మెంగ శ్రీధర్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 8 ,( ప్రజాజ్యోతి ).**

తెలంగాణ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని యన్‌టిఆర్ మినీ స్టేడియంలో జిల్లా ఉద్యోగుల కోసం వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్‌తో పాటు మరికొన్ని ఆటలు ఉత్సాహంగా సాగాయి. ప్రతి విభాగంలో పోటీదారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఉద్యోగుల్లో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందించడంలో క్రీడల ప్రాధాన్యత అమూల్యమని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పీడీలు ఎం. శ్రీనివాస్, రమణారావ్, అన్నపూర్ణ, సత్తయ్య, అంబాజీ, భోజన్న, వెన్నెల, భూమన్న పాల్గొన్నారు.

# భూమి పంచాయతీ విషయంలో అన్న పై హత్యా యత్నం తమ్మునికి ఐదేళ్ల జైలు శిక్ష

### జిల్లా జడ్జి శ్రీమతి శ్రీవాణి

**ఖానాపూర్ సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి)**

2022 సంవత్సరంలో నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం రాచాపూర్ గ్రామానికి చెందిన జడ రజినీకాంత్ అనే వ్యక్తి, భూమి విషయంలో అన్నరాకేష్ తో గొడవ పడి, ఇష్టం వచ్చినట్లు అన్న పై దుర్భాష లాడి,కత్తితో దాడి చేసి తీవ్ర రక్త గాయాలు చేశాడని బాధితుని యొక్క భార్య లక్ష్మణచందా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించి సోమవారం నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి.నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. నేరం చేసిన వ్యక్తులు శిక్ష నుంచి తప్పించుకోలేరు ఎస్పీ డా: జి.జానకి షర్మిలసమాజంలో నేరం చేసిన వాళ్లు ఎవరూ శిక్ష నుంచి తప్పించుకొలేరని ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తెలిపారు.. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్ రావు విచారణ అధికారులు జి. రాహుల్(ఎస్ఐ) మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయిన ఎ ఎస్ ఐ డల్లు సింగ్, ప్రభాకర్ (హెచ్ సి), ఎన్.వినోద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# జటీలమైన మైన శారీరక వ్యాధులను నయం చేసేది ఫిజియోతెరిపి చికిత్స వల్లే ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా డాక్టర్ మంత్రరాజం దివ్యశ్రీ అజయ్ కృష్ణ ఫిజియోథెరపిస్ట్

ఖానాపూర్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి )





మానవాళిలో ఎలాంటి శారీరక రుగ్మతల కైనా జఠలమైన వ్యాధులకు చికిత్స ఫిజియోథెరపీ ద్వారానని ఉమ్మడి ఆదిలాబాద్ ప్రస్తుత నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం శివాజీ నగర్ కు చెందిన డాక్టర్ మంత్ర రాజం అజయ్ కృష్ణతొ పాటు ఆయన సతీమణి దివ్యశ్రీ సైతం ఫిజియోథెరపీగా విధులు నిర్వహిస్తున్నారు అయితే నేటి ఆధునిక యుగంలో గర్భిణీ స్త్రీలకు సైతం విజయోథెరపీ వ్యాయామం ద్వారా సులభంగా ప్రసవాలు జరిగేటట్లు సేవలు కూడా ఉన్నాయని దివ్యశ్రీ సోమవారం ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా అన్నారు వివిధ రకాల వ్యాధులతో శరీరం మొద్దు బారి కోమాలో వెళ్లిన పక్షవాతం సంభవించిన వ్యాధిగ్రస్తులతో పాటు వివిధ రకాల శస్త్ర చికిత్సలు జరుపుకొని శరీరావయాలు ఆధీనంలోకి రాకుండా బిగుసుకున్న తిరిగి ఎదతదంగా చేసే చికిత్స ఫిజియోథెరపీ అన్నారు మానసిక వికలాంగులు పుట్టుకతో వివిధ రకాల అవయాల్ని కోల్పోతే ప్రమాద బారిన పడి ఆక్సిడెంట్లలో కాళ్లు చేతులు నడుము వివిధ శరీర భాగాలు విరిగి రెగ్యులర్ డాక్టర్ల చికిత్స అనంతరం ఈ వైద్యం ఉంటుందన్నారు మానసిక ఓత్తళ్ళకు కోమాలోకి వెళ్లిన వ్యాధిగ్రస్తుల్ని పక్షవాతం వచ్చిన, దీర్ఘకాలికంగా చికిత్సలు శారీరక వ్యాయామం ద్వారా ఫిజియోథెరపీ రిహాబి టేషన్ సెంటర్ ల ద్వారా చికిత్స చేసి పూర్వ స్థితికి తీసుకురావడం జరుగుతుందన్నారు దీనికి వివిధ రకాల పరికరాలతో వ్యాయామాలతో పాటు శరీర కదలికల్ని పునరుద్ధరించే దిశలో తెరఫీ మిషన్ల ద్వారా అధునాతనమైన చికిత్సలు మందులు ఇంజక్షన్లు లేకుండా జరిపిస్తామని ఫిజియోథెరపీ డాక్టర్ అజయ్ కృష్ణ వివరించారు ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ సందర్భంగా ఆయా రిహాబిటేషన్ సెంటర్లలో ఘనంగా సోమవారం సమావేశాలు ఏర్పాటు చేసి ఫిజియోథెరపీ సేవల్ని నెమరేసు కున్నారు ప్రజా ఆరోగ్యమే సంక్షేమంగా మానసిక రుగ్మతలతో బాధపడుతు నెలల నుండి సంవత్సరాల పాటు చికిత్సలో మంచాలకే అంకితమైన మనుషుల్ని సైతం మెరుగుపరిచేది ఫిజియోతెరపని రెగ్యులర్ డాక్టర్ల శ్రస్ర చికిత్సల అనంతరం వివిధ ఆపరేషన్ల తర్వాత వాళ్ల సలహాల మేరకు తిరిగి శారీరకంగా వైద్యాన్ని అందించడమే ఫిజు తెరపిస్టుల లక్ష్యమని అజయ్ కృష్ణ అన్నారు కేవలం ఆర్తో న్యూరో కా కాడియో రెస్కులేటరీ ఆంకాలజీ తొ పాటు చిన్నపిల్లల పీడియాట్రిక్స్ గైనకాలజీ సేవలందించడంలో ఫిజియోథెరపీ ముందుంది అన్నారుఈ సందర్భంగా ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని రియావల్ రియాబిటేషన్స్ సెంటర్ సీఈఓ అజయ్ కృష్ణ ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ మండల్ మహా సభలు



బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 8 సెప్టెంబర్

బజార్హత్నూర్ మండల కేంద్రంలో అంగన్వాడి టీచర్స్ %డ% హెల్పర్స్ అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బజార్హత్నూర్ మండలంలోని మూడు సెక్టార్లలోని సభ్యులు. బజార్హత్నూర్ సెక్టార్ లో రాధా, సావిత్ర,సువర్ణ, గోకొండ సెక్టార్ లో. పుష్ప. శవంత, కవిత, దిగామ సెక్టార్లో. అనసూయ. పుష్పాలత. రాణి. మరియు గౌరవ అధ్యక్షులు డి హేమలత.అధ్యక్షులు రుక్మిణి. సహాయ కార్యదర్శి మంజుల. ఉపాధ్యక్షులు లక్ష్మి. కోశాధికారి సంగీత. ప్రధాన కార్యదర్శి దుర్గాబాయి. సలహాదారులు సుశీలను అనుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విలాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి గజంగుల రాజు. అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల చంద్రకళ. జిల్లా అధ్యక్షులు కీర్తి రమణ. సిపిఐ మండల కార్యదర్శి రవీందర్. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# ఏఎన్ఎంల నిర్మల్ కలెక్టరేట్ ముట్టడి

ఏఎన్ఎం రాత పరీక్షల ఫలితాల విడుదల

ఎన్ సి డి విధానం రద్దు

104 ఉద్యోగుల పెండింగ్ వేతనాలు విడుదల

అవుట్ సోర్సింగ్ ఏజెంట్ విధానం రద్దు

నిర్మల్, సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి

నిర్మల్ జిల్లా కేంద్రంలో గల స్థానిక బంగల్ పేట్ %ూస్త్రఒ% ముందు ఈ రోజు ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. 104 ఉద్యోగుల పెండింగ్ ఉన్న ఆరు నెలల జీతాలు విడుదల చేయాలని కలెక్టరేట్ ను ముట్టడించి ధర్నా చేపట్టటం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా

బొమ్మేన సురేష్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఏఎన్ఎం అందరికీ ప్రస్తుతం అమలు చేస్తున్న ఎన్ సీడీ ఆన్లైన్ విధానం వలన అదనపు పని భారం తీవ్రంగా పెరిగింది. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి, సంబంధిత డివోలు ద్వారా ఈ పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. గత డిసెంబర్ 29న రెగ్యులర్ ఏఎన్ఎం లుగా ప్రమోట్ చేయుటకు ప్రభుత్వం రాత పరీక్ష నిర్వహించింది. కానీ పది నెలల కాలం గడిచినా ఇప్పటివరకు ఫలితాలను విడుదల చేయలేదు. వెంటనే ఫలితాలను విడుదల చేసి ఏఎన్ఎం లకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాము. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి.ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలి.పై అంశాలను గౌరవంగా పరిగణించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ తరపున మనవి. 104 ఉద్యోగులు గత ఆరు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.ఔట్సోర్సింగ్, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి, అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం ఎంప్లాయ్ ఐడి ఇవ్వాలి.ఈ కార్యక్రమం లో పద్మ,రాధా, శ%శీ%కరమ్మా, భూదేవి,లక్ష్మీబాయ్, సుమలత,రోజా,104 యూనియన్ అధ్యక్షుడు రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, కోశాధికారి భాస్కర్, కార్యదర్శి పోశెట్టి,తదితరులు పాల్గొన్నారు



# ఆదివాసి గిరిజనులు ఐక్యం కావాలి

రాయి సెంటర్ పున ర్నిర్మాణ సభ లో మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షు లు సోయం బాపూరావు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తాము సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ విచారణకు వచ్చిందని తీర్పు అతి త్వరలోనే వెలు వడ నుం దని తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి గిరిజనులు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందని రాజగోని సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. నిర్మల్ జిల్లా కడెం మండలం లోని నర్సాపూర్ గ్రామంలో సో మవారం రాజ్ గోండ్ సేవా స మితి ఆధ్వర్యంలో జరిగిన రా యి సెంటర్ పునర్నిర్మాణ సభ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతి ధిగా మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు హాజర య్యారు. అతిధులకు ఆదివా సుల సాంప్రదాయబద్ధంగా డో లు తో ఘన స్వాగతం పలికా రు. అనంతరం జెండా ను ఆవి ష్కరణ చేసి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. సమావేశం లో చిన్నారుల నృత్యాలు అం దరిని అలరించాయి. ఈ కార్య క్రమంలో నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లా ఆశ్రమ గిరిజన పాఠశాల ఉత్తమఉపాధ్యాయుడుగా అజ్మీర ఈశ్వర్ ఎంపిక

ఖానాపూర్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి )

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలనిర్మల్ జిల్లా (బాలుర ) లో ఎస్ జి టి గా పనిచేస్తున్న ఖానాపూర్ ఉపాధ్యాయుడు అజ్మీర ఈశ్వర్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు బుజ్జమ్మ గిరిజన పాఠశాలల ప్రాజెక్టు అధికారిని శ్రీమతి కుష్బూ గుప్త ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎల్ పి కార్యక్రమం లో విద్యార్థులని ఆంగ్ల భాషలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న అవార్డు పొందడం నిర్మల్ జిల్లాకే గర్వకారణమని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఏ గఫర్అన్నారు ఈ సందర్భంగా ఈశ్వర్ ను రాజశేఖర్ రాజేందర్




రాజేశ్వర్ ఆర్ ప్రకాష్ సుభాష్ జంగు అరుణ సంతోష్ మహేష్ సరిత హరీష్ రాజేందర్ అజయ్ వసంతులు అభినందించారు

# స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో రత్నాకర్ రావు సమావేశం




**ఖానాపూర్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి )**

రానున్నా రోజుల్లో స్థానిక సంస్థల ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల మెరకు వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఖానాపూర్ ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు తెలిపారు ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రెండవ దఫా ఆర్డినరీ పోలింగ్ స్టేషన్ల వారిగా ఓటర్ లిస్టులను సమీక్షించామన్నారు.

## గిరిజన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు పంపిణీ




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)**

ఉట్నూర్ మండలంలోని గిరిజ న విద్యార్థిలకు ల్యాప్ టాప్ లు పంపిణీ చేయడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా తెలిపారు. సోమ వారం ప్రాజెక్టు అధికారి ఛాంబ ర్ లో ఉన్నత విద్య కోర్సులలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థి కి ప్రోత్సాహ కంగా ల్యాప్ ట్యాప్ లు అందిం చారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో తమ ప్రతిభ కనబరిచి ఆదర్శం గా నిలవాలని సూచించారు. జె ఈ ఈ మెయిన్స్, ఐఐటి చ దవుల కొరకు వారి తల్లిదండ్రు ల సమక్షంలో పై చదువుల ని మిత్తం ల్యాప్ టాప్ ( 8 ) మం ది గిరిజన విద్యార్థులకు అం దించడం జరిగిందని తెలిపా రు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హుల ఓట్లు తొలగించాలని ఫిర్యాదు.

**మందమర్రి,సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి) :**

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పట్టణ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు గ్రామాల్లో మరో చిరునామాతో ఓటర్లుగా తమ పేరు నమోదు చేసుకున్నారని వారిని గుర్తించి ఓట్లు తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మండలంలో సారంగపల్లి, వెంకటాపూర్, అందుగుల పేట జాబితాలో ఉన్న వివరాలను కలెక్టర్ కు తెలిపారు.



# ఈ నేల 11న బోథ్ నియోజక వర్గంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

## బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బోథ్, సోనాల మండలాల్లో మంత్రి పర్యటన



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)**

ఈనెల 11న ఉమ్మడి అదిలా బాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూ పల్లి కృష్ణారావు ఆదిలాబాద్ జిల్లా బోథ్ అసెంబ్లీ నియోజక వర్గంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తెలిపా రు. సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాష్ట్ర సచి వాలయంలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూ పల్లి కృష్ణారావు ని నియోజ క వర్గంలోని పలువురు నాయ కులతో కలిసి ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని తాజా పరిస్థితులను మంత్రి కి వివరించారు. మంత్రి తో భేటీ తర్వాత ఆడే గజేందర్ మాట్లాడుతూ ఈ నెల 11న ఆ దిలాబాద్ జిల్లా ఇంచార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు ఉద యం హైదరాబాద్ నుండి నేరు గా బోథ్ మండలానికి 9:30కు చేరుకొని బోథ్ మండల ఇందిర మ్మ మోడల్ ఇళ్ళు ప్రారంభిస్తా రని, అనంతరం బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్స్ లో పలు సంక్షేమ పథకాలు లబ్ధి దారులకు అందిస్తారని తెలిపారు. అనంతరం సోనాల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటారని ఆడే గజేందర్ తెలిపారు. లబ్ధి దారులు, అధికారులు, నాయ కులు, కార్యకర్తలు ప్రింట్ %డ% ఎ లక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని మంత్రి పర్యటన ను విజయవంతం చేయాలని కో రారు. ఆడే గజేందర్ తో పా టు మాజీ ఎంపీటసి సభ్యులు మాధవ్ పటేల్, కరాడే బ్రహ్మా నంద్ తదితరులు పాల్గొన్నా రు.

# పలువురు చేరికలతో బలపడు తున్న కాంగ్రెస్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)**

పలువురు బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు యు వకులు చేరికల వల్ల ఆదిలాబా ద్ అసెంబ్లీ నియోజ కవర్గంలో రోజురోజుకి నియోజక వర్గంలో పార్టీ బలోపేతమవుతుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం త న క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన హాజర య్యారు. కాంగ్రెస్ సీనియర్ నా యకురాలు ఆలం రూప ఆధ్వ ర్యంలో 12వ వార్డ్ నుండి పలు వురు మహిళలు కంది శ్రీనివా స రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పా ర్టీలో చేరారు. వారందరికి కం డువాలు కప్పి పార్టీలోకి సాద రంగా ఆహ్వానించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల ముందు పార్టీ లో చేరేందు కు రావడం శుభ పరిణామ మ ని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. అందరి కలిసికట్టుగా శ్రమించి పార్టీ విజయం కోసం కృషి చే ద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియ ర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, కొండ గంగాధర్, గుడిపె ల్లి నగేష్, బొమ్మకంటి రమేష్, బండారి సతీష్, సంద నర్సింగ్, రామ్ కుమార్, జాఫర్ అహ్మ ద్, దర్శనాల ఏవన్, ఎం.ఏ ష కీల్, కిజర్ పాషా, నాగర్కర్ శం కర్, శ్రీలేఖ ఆదివాసీ, దేశెట్టి ప్ర భావతి, ఆలం రూప రోస్లిన్, కందుల సుకేందర్, తమ్మల చందు, జాదవ్ శ్రవణ్ నాయక్, అల్లూరి నారాయణ్ రెడ్డి,ఎల్మ రామ్ రెడ్డి, బేదొడ్కర్ మోతి రా మ్, మానే శంకర్, రాకేష్,మోర ఆశన్న,మొహమ్మద్ రఫీక్,అడ్డి వెంకట్ రెడ్డి,కాటిపెల్లి మహిపా ల్ రెడ్డి, రాహుల సోమన్న, పో తారెడ్డి, రమేష్, బండారి చిన్న య్య, మహమూద్, సిడాం ఇ స్తారీ, దర్శనాల అశోక్,సామ లింగ రెడ్డి,మారుతీ, రతన్, షేక్ మన్సూర్ అహ్మద్,తోఫిక్,లంక సుదర్శన్, బడాలరాజా రెడ్డి, ద ర్శనాల చంటి, వామన్, తదిత రులు పాల్గొన్నారు.

# జిల్లాలో తుది వరద నష్టం నివేదికలను వెంటనే సిద్ధం చేయాలి..కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 8 ,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లాలో ఇటీవలి భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించినందున ఆయా ప్రాంతాలలో సంభవించిన వరద నష్టానికి సంబంధించి నియోజకవర్గాల వారిగా నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో వరద నష్ట నివేదికలకు సంబంధించిన వివరాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాల్లో వరదల కారణంగా సంభవించిన పంట నష్టం, ఫస్ట్ నష్టానికి సంబంధించి స్పష్టమైన నివేదికలను సమర్పించాలని అన్నారు. ఇప్పటికే వరద రాష్ట్ర అంచనాలను సిద్ధం చేసినట్లయితే, ఎస్టీవో తో అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో విద్య ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి వివరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి**

సమాజంలో విద్య ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి వివరించి విద్య అభివృద్ధికి కృషి చేయాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి ర్యాలీని ప్రారంభించి జిల్లా కేంద్రంలోని కొమరం భీం చౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా మార్కెట్ నుండి నిర్వహించారు సందర్భంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత సామాజిక బాధ్యత, విద్య ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి వివరించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపడుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అటక మధుకర్, కామన్ బోర్డు పరీక్షల కార్యదర్శి హనుమంతు, పర్యవేక్షకులు శ్రీనివాస్, మెప్మా అధికారి మోతిరాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపీఎం రమేష్, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కాగజ్ నగర్ రూరల్ : సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)**

కాగజ్ నగర్ మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో కోట ప్రసాద్ హాజరయ్యారు, అధ్యక్షులుగా మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ వ్యవహరించారు మండలంలోని ఎనిమిది కాంప్లెక్స్‌ల గెస్టెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ వేడుకలో 9 మంది ఉత్తమ ఉపాధ్యాయులు 8 కాంప్లెక్స్ ఉపాధ్యాయులు 1 రిసోర్స్ పర్సన్ లకు ప్రశంసాపత్రం, శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలతోనే దేశ భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని మరియు ఉపాధ్యాయ దినోత్సవం ఉపాధ్యాయుల త్యాగాలను స్మరింపజేస్తుందని అధికారులు పేర్కొన్నారు జడ్పీఎస్ఎస్ రాస్పల్లి హెచ్ఎం చిలుకూరు సత్యనారాయణ, బట్పల్లి హెచ్ఎం అనురాధబాయి, గర్ల్స్ హెచ్ఎం శ్రీలత, గజ్జిగూడ హెచ్ఎం వరలక్ష్మి, ఈస్‌గాం 3 హెచ్ఎం అమరేందర్ రెడ్డి, పెట్రోల్ పంప్ హెచ్ఎం వెంకట్రాజయ్య ,ఆర్బి ఉర్దూ హెచ్ఎం తాటి రవీందర్, రాస్పల్లి హెచ్ఎం పరస చంద్రశేఖర్, ఈస్‌గాం 5 హెచ్ఎం తపన్ రాయి, తదితరులు ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని కొనియాడారు



# ప్రజా సమస్యల పరిష్కారాని కై ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ

**బాధితుల ఫిర్యాదులను స్వీక రించి,**

**అధికారులకు ఫోన్ ద్వా రా సూచనలు**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే కా ర్యక్రమం నిర్వహణ**

**17 ఫిర్యాదుల స్వీకరణ,**

**పరిష్కారానికి సిబ్బందికి వెం టనే ఆదేశాలు జారీ**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8,( ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, సు దూర ప్రాంతాల వారు జిల్లా కేం ద్రంలోని పోలీస్ ముఖ్య కార్యా లయంలో సమస్యల పరిష్కా రానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ ని సంప్రదించారు. యధావిధిగా ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కా ర్యాలయం లో గ్రీవెన్స్ డే కార్య క్రమం నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ము ఖ్య అధికారిని కలవడానికి వ చ్చిన బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని, సంబంధిత పోలీస్ అధి కారులకు ఫోన్ ద్వారా ఆదేశా లిచ్చి త్వరితగతిన పరిష్కరిం చాలని సూచించారు. బాధితు ల సమస్యలను పరిష్కరించి నప్పుడు, సత్వర న్యాయం చే సినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుం దని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీ సు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధు లను నిర్వర్తిస్తుందని సూచిం చారు. అందిన ఫిర్యాదులలో భూ సమస్యలు, నకిలీ దస్త్రా వేజులతో రిజిస్ట్రేషన్ల సమ స్యలు, కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పో లీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబ డినవి,వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాల లో చట్ట ప్రకారం నడుచుకోవా లని అధికారులకు ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో సీసీ కొం డ రాజు, ప్రజా ఫిర్యాదుల వి భాగం అధికారిని జైస్వాల్ కవి త సిబ్బంది వామన్ తదితరు లు పాల్గొన్నారు.

# జి.ఓ. 99 రద్దు చేయాలని మాల కులస్తుల డిమాండ్



**కాగజ్ నగర్ రూరల్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)**

జి.ఓ. 99 రోస్టర్ పాయింట్ విధానం వల్ల ఎస్.సి. గ్రూప్ 3లోని మాల దాని అనుబంధ 26 కులాలకు అన్యాయం జరుగుతోందని మాల కులస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు నివాసం వద్ద మాల కులస్తులు ముట్టడి చేపట్టారు ఎమ్మెల్యే గారు ఇంట్లో లేకపోవడంతో ఆయన బాబాయ్ సుధాకర్ రావుకి మెమోరాండం అందజేశారు ఈ సందర్భంగా జాతీయ తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పర్సు వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తౌటి తిరుపతి మాట్లాడుతూ జి.ఓ. 99 వలన మాలలు తీవ్రంగా నష్టపోతున్నారు రోస్టర్‌లో మాలలకు కలిగిన పాయింట్లు 16 నుండి 22కి మారడం అదీ మహిళలకు కేటాయించడంతో విద్యా ఉద్యోగ అవకాశాల్లో అన్యాయం జరుగుతోంది అన్నారు ఇటీవలి కౌన్సిలింగ్‌ల్లోనూ ఉద్యోగ నియామకాలలోనూ మాలలకు అన్యాయం స్పష్టంగా కనిపిస్తోందని వారు పేర్కొన్నారు భవిష్యత్తులో ఈ జి.ఓ. 99 వలన మాల దాని అనుబంధ 26 కులాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు రోస్టర్‌లో మాలలకు 20 లోపు రెండు పాయింట్లు కేటాయించాలని ప్రస్తుతం ఉన్న 22 పాయింట్లను తిరిగి 16కి తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపల్లి రాజనర్సయ్య పత్తి మల్లేష్ సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్ సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వేల్పుల కృష్ణ మాల కులస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన చాపిడి మీరాబాయి తనకు జారీ చేసిన పెన్షన్ పుస్తకంలో ఆధార్ నంబర్ సరి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం బుషిమెట్ట క్యాంపు గ్రామస్తులు తమ గ్రామంలోని చాలా మంది వృద్ధులకు పింఛన్ రావడం లేదని, మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం జంబుగా గ్రామానికి చెందిన డోంగ్రి రాంబాయి తమ తండ్రి పేరిట గల భూమిని వారసులము అయిన మాకు తెలియకుండా కొంత మంది పట్టా చేసుకున్నారని, అట్టి పట్టాను రద్దు చేసి సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన గుర్లే సత్తయ్య తమ గ్రామము జాతీయ రహదారి నుండి కొండపల్లి వరకు గల రహదారిని మరమ్మత్తు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ కు చెందిన రమేష్ తాను దివ్యాంగుడనని, రేకుల ఇంటిలో ఉంటున్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన బానోత్ మంగ్యా నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ కు చెందిన జాదవ్ రోహిణి తన భర్త మరణించినందున వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రాజంపేట కు చెందిన లక్ష్మీ స్వయం సహాయక సంఘ సభ్యులు తాను తీసుకున్న రుణము తిరిగి చెల్లించానని, నూతన ఋణము మంజూరు చేయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు



# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవన శైలి బిక్షాటనగా, రోజువారి అడ్డ కూలీలుగా జీవితాలుగా మారాయి

### గజెల్లి వెంకటయ్య , జిల్లా అధ్యక్షులు ,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం



**మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

సింగరేణిలో కాలం చెల్లిన చాలీచాలని పెన్షన్లతో బ్రతుకు జీవుడా అంటూ కాలం వెలబుచ్చుతున్నారని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవన శైలి బిక్షాటనగా మారిందని, రోజువారి అడ్డ కూలీలుగా తమ జీవితాలను సాగిస్తున్నారని, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవన విధానం దిన దిన గండం నూరేళ్ల ఆయుషులాగా మారిందన్నారు . సింగరేణి పెన్షన్ ప్రభుత్వ పెన్షన్ కాదు కేవలం సొసైటీ ట్రస్ట్ లాగా 1998లో ఏర్పడిందని, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సవరించుకుంటూ పెన్షన్ పెరుగుదలకు నాడు నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం లో పెన్షన్ ట్రస్ట్ సభ్యులు అలంకారప్రాయంగానే ఉన్నారే తప్ప పెన్షన్ పెంపుదలకు ఏనాడు ముందుకు రాకపోవడం దుర్భర దారిద్ర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు . పెన్షన్ ట్రస్ట్ రాజ్యాంగేతర శక్తి కాదని, భారత రాజ్యాంగానికి లోబడిందని , అందునా లేబర్ లాస్ కు అనుకూలమైన కార్మిక చట్టాలలో పొందుపరిచిందని, ప్రభుత్వ పెన్షన్లు ప్రతి పంచవర్ష ప్రణాళికల్లో పెరుగుదలయ్య తప్ప తరుగుదలలేదని, కానీ భారత కోల్ ఇండియా ఇండస్ట్రీలో బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికులకు మాత్రం పదవి విరమణ పొందిన పెన్షన్ మొదలు చనిపోయే వరకు ఒకే పెన్షన్ ఒకే విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఈ విధానాన్ని సవరించి నెల వారి పెన్షన్ ను పెంచాలని కోరారు.కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదల కోసం, ఇతర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదురుకునే సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు . అధికారులకు మాదిరిగానే సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు వైద్య సౌకర్యాలు అందించాలని, అదే విధంగా అధికారులకు మాదిరిగానే విశ్రాంత ఉద్యోగులకు కూడా 2017 నుంచి పెరిగిన 20 లక్షల గ్రాడ్యూటీ అమలు చేయాలని, కార్పొరేట్ హాస్పిటల్ ల్ల దోపిడీ కి వ్యతిరేకంగా పోరాటాలాడాలని అన్నారు .

# ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీ తొలగింపు ఏజెంట్ల పోరాట ఫలితమే

### ఏఓఐ అధ్వర్యంలో మంచిర్యాలలో సంబరాలు



**మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఏజెంట్ల సంఘం ఏవోఐ చేసిన పోరాటాల కారణంగానే నేడు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి జీవిత బీమా పై జీఎస్టీని రద్దు చేసిందని ఏవోఐ కరీంనగర్ డివిజన్ కన్వీనర్ పాలమాకుల రాజబాబు రెడ్డి అన్నారు . జీఎస్టీ రద్దు నిర్ణయాన్ని హర్షిస్తూ ఎల్ఐసి ఏజెంట్లు మంచిర్యాల ఎల్ఐసి ఆఫీసు ఆవరణలో సోమవారం మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించుకున్నారు. జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటాలు చేపట్టామని తెలిపారు. ఈనెల 22 నుంచి జీఎస్టీ విధింపు లేని కారణంగా జిల్లాలోని పాలసీదారులు, సామాన్య ప్రజలు విరివిగా ఎల్ఐసి పాలసీలు తీసుకుని బీమా రక్షణ పొందాలని పిలుపునిచ్చారు. ఏజెంట్ల పోరాటానికి మద్దతునిచ్చిన ఐసీఈయూ, సిఐటియు సంఘాల నాయకులకు , ఏఓఐ అఖిలభారత నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ రాష్ట్ర నాయకులు గాదాసు శ్రీనివాస్, విశ్వనాధుల వెంకటేశ్వర్లు, కుమారస్వామి, మహేష్, జక్కుల కుమార్, ఆశీర్విల్సన్, లక్ష్మీనారాయణ, ముత్తె రమేష్, మాధవ్, నల్ల శ్రీనివాస్, భూమయ్య ఐసీఈయూ నాయకులు రంగు రాజేశం పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి కఠిన చర్యలు

**కొమురం బీజిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి**

పని ప్రదేశాలలో, సమాజంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంతో కలిసి హాజరయ్యారు సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ మహిళ ఉద్యోగులకు పని చేసే ప్రదేశాలలో ఎదురయ్యే లైంగిక వేధింపులను నిరోధించడం కొరకు పోష్ యాక్ట్ 2013 అమలు చేస్తూ గౌరవంగా పనిచేసుకునే వాతావరణాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, లైంగిక వేధింపులకు పాల్పడటం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా ప్రభుత్వవేతర సంస్థలలో పనిచేసే మహిళలందరికీ చట్టం వర్తిస్తుందని, ప్రతి సంస్థలు అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వేధింపులకు గురైన వారు కమిటీలో ఫిర్యాదు చేసుకునే హక్కు ఉంటుందని తెలిపారు. ప్రతి మహిళకు శారీరక, మానసిక ఆరోగ్యం అవసరమని, వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త శారద, డా. అనూష, రాణి, డిప్యూటీ డెమో మార్త, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి**

భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కొముర౦ భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, భూ కొలతల అధికారి సోమేశ్వర్ లతో కలిసి తహసిల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, గిర్ధవార్లు, మండల సర్వేయర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కొముర౦ భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు, భూభారతి పోర్టల్ ద్వారా 5 వేల వరకు దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో గ్రామ పాలనాధికారులు, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకం జరగడం ద్వారా ప్రజలకు మరింత సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి దరఖాస్తుపై పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదికలు సమర్పించాలని, 10 రోజులుగా భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను 100 శాతం పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు ...

### సెకండ్ ప్రైజ్ పొందిన మంచిర్యాల కార్మల్ స్కూల్ విద్యార్థులు

**మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ కాంపిటీషన్ లో మంచిర్యాల కార్మల్ స్కూల్ విద్యార్థులు స్టేట్ లెవెల్ లో సెకండ్ ప్రైజ్ గెలుపొందారు . సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విద్యార్థుల ను అభినందించారు .విద్యార్థులకు నగదు బహుమతి 8 వేలతో పటు ప్రశంస పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఅం ఆరోగ్య అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ , డి ఈ ఎం ఓ . వెంకటేశ్వర్లు, దిశా సీపీఎం నీలిమ, కార్మెల్ స్కూల్ విద్యార్థులు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు హెూలీ బాహ్, ప్రిన్సిపల్ సిస్టర్ రెనెట్అ మరియు డ్మినిస్ట్రేటివ్ సిబ్బంది, పాల్గొన్నారు.



# ఈవీఎం యంత్రాల భద్రతకు పటిష్ట చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి



జిల్లాలోఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవిఎం లను భద్రపరిచిన గోదామును త్రైమాసిక తనిఖీలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాము సీలు తెరిచి గోదాములో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల బాక్సులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాము వద్ద సి. సి. కెమెరాల ద్వారా 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందని, పటిష్టమైన పోలీస్ భద్రత ఉందని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డైరెక్టర్ వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్,

మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ అధికారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్, సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కార్మికులకు, ఉద్యోగులకు అందిస్తున్న వైద్యసదుపాయాలను సమీక్షించి, ఆపరేషన్ థియేటర్, ఓపీ విభాగం, సిటీ స్కాన్ యూనిట్‌తో పాటు ఇతర విభాగాల పనితీరును ఆయన సందర్శించి, పరిశీలించారు. వైద్యసేవల్లో పారదర్శకత, క్రమశిక్షణ, రోగులకు తక్షణ స్పందనతో సేవలు అందించాల్సిన అవసరాన్న సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, ఎసిఎంఓ ఉష, ఎసిఎంఓ (కార్పొరేట్) సునిల, ఎచ్.ఆర్ అవినాష్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి ..జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి

తపాలా శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా



కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్ లతో కలిసి పోస్టల్ శాఖ సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల సేవలను తపాలా శాఖ కార్యాలయాల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని



తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల సేవలను పొందే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, తపాలా కార్యాలయాలలో పొదుపు ఖాతాలు తెరవడం, ప్రధానమంత్రి కిసాన్, గ్యాస్ రాయితీ, అన్ని రకాల బిల్లు చెల్లింపులు చేయవచ్చని, అన్ని రకాల ప్రభుత్వ పథకాల లబ్ది పొందవచ్చని తెలిపారు. అనేక రకాల జీవిత బీమా అవకాశం కల్పించిందని, సంవత్సరానికి 565 రూపాయల ప్రీమియం చెల్లిస్తే 10 లక్షల రూపాయల వ్యక్తిగత ప్రమాద బీమా, 345 రూపాయలు చెల్లిస్తే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం తపాలా శాఖ కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలోని అన్ని తపాలా శాఖ కార్యాలయాలను ఈ సేవలు లభిస్తాయని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తపాలా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుడే మార్గదర్శి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి:

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి మంచి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయుడు మార్గదర్శిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో ప్రశాంత జీవనం గడిపేందుకు స్థిరాస్తి, ఆర్థిక స్తోమత ఉపయోగపడుతుందని, ఇవేమీ లేకుండా ఉన్నత విద్య కలిగి ఉంటే అన్నింటిని సంపాదించుకోవచ్చని, ప్రశాంతంగా జీవించవచ్చని తెలిపారు. తెలంగాణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత అందించే రాష్ట్రమని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలలో నైపుణ్యతను అందించి ఆర్థికంగా స్థిరపడేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కఠోర శ్రమ, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పని చేయడం ద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. ప్రస్తుత విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి అధునాతన సాంకేతికత వైపుగా విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో 30 నుండి 35 సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఒక పూర్తి తరాన్ని చూస్తారని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో వ్యవహరించి వారి భవిష్యత్తుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు నేర్చుకునే విద్య సక్రమంగా ఉన్నట్లయితే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినట్లయితే వారి ఎదుగుదలతో ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం దాదాపు 6 వేల మంది విద్యార్థులు అదనంగా చేరారని, బడిబాట కార్యక్రమం నిర్వహించడం ద్వారా బడి మానివేసిన పిల్లలు, బడి బయటి పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముఖ గుర్తింపుతో హాజరు తీసుకోవడంతోఉపాధ్యాయుల సమయపాలన, విద్యార్థుల హాజరు సక్రమంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించి, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 71 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 10న ప్రాదేశిక ఓటర్ల పోలింగ్ కేంద్రాల తుది జాబితా

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన ప్రాదేశిక ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కొముగం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణతో కలిసి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కొమురం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రాదేశిక ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా రూపొందించి ఈ నెల 10వ తేదీన తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 15 జెడ్.పి.టి.సి., 127 ఎం.పి.టి.సి. ప్రాదేశిక నియోజకవర్గం ఉన్నాయని, మొత్తం 3 లక్షల 53 వేల 895 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కొరకు జిల్లాలో 708 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ 6వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించడం జరిగిందని, ఈ జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో కృషి చేసి స్పష్టమైన జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు

కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి జీవితాంతం బడుగు, బలహీన వర్గాల గురించె ఆలోచించాడు

**తన కళ్లు ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రికి దానం చేసి ప్రపంచానికి దాతృత్వం చాటారు**

**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు**

**మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సేవలు అపూర్వమని జీవితాంతం బడుగు, బలహీన వర్గాల గురించె ఆలోచించాడని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అన్నారు .మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ బంగారి రాజయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సభను పురస్కరించుకొని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలు జల్లి నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య మాట్లాడుతూ, తాను విద్యార్థిగా ఎఐఎస్ఎఫ్ లో పని చేసినప్పుడు సురవరం సుధాకర్ రెడ్డితో ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని ఆయన ద్వారా స్ఫూరి పొందినానన్నారు . సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి చిన్నప్పటి నుంచే కమ్యూనిస్టు భావాలు ఉండి విద్యార్థి దశలోఎన్నో ఉద్యమాలు చేపట్టి 1960 లో కర్నూల్ ఎఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శిగా పని చేశారన్నారు .1965 లో ఉస్మానియా యూనివర్సిటీ లో ఎల్ ఎల్ బి చదివి,1966 లో ఎఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ 1969 లో పార్లమెంట్ ముందు18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించాలని భారీ ప్రదర్శన చేపట్టాడన్నారు. 1974లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్నాడు.1984 లో రెండు సార్లు ఎం ఎల్ ఎ గా సిపిఐ తరఫున కొల్లాపూర్ నుంచి 1994లో కర్నూల్ జిల్లా డోన్ నియోజకవర్గం నుండి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి పై పోటీ చేసి ఓడిపోయినారని, 1998, 2004 లో రెండు సార్లు నల్గొండ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారన్నారు 2012,2018,2015 మూడు సార్లు సిపిఐ కి జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక కాబడిన వారిలో చంద్ర రాజేశ్వర్ రావు తరువాత రెండవ వ్యక్తి సురవరం అన్నారు . ఈయన అమెరికా,రష్యా, ఇటలీ,ఫ్రాన్స్ లాంటి విదేశ కమ్యూనిస్టుపార్టీ సమావేశాల్లో పాల్గొని ప్రసగించారు. కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలో భూ పోరాటాలు చేసి నిరుపేదలు భూమి పంచిన మహనీయుడన్నారు ఎన్నో వ్యాసాలు రచించి, వామపక్ష భావాలను దేశ వ్యాప్తంగా




చాటి చెప్పారని.ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఎంతో మందికి సహాయపడినారని, చివరకు 2025 ఆగస్టు 22 న అనారోగ్య కారణాల వలన తుది శ్వాస వదిలి తన కళ్లు ఎల్.వి.ప్రసాద్ కు దానం చేసిన ప్రపంచానికి దాతృత్వం చాటి చెప్పారని. .ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, కొట్టే మల్లయ్య, ఎం.రాజనర్సు, బంగారి మల్లయ్య, టి.శ్రీనివాస్,చుక్కల నర్సయ్య, ప్రతాప్ సింగ్, వెంకట్ రెడ్డి,సత్యనారాయణ, సర్జిత్ సింగ్, బాల్ రెడ్డి తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో బోర్వెల్ మోటార్ ఏర్పాటు

**జైపూర్: సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)**



సొంత ఖర్చులతో బోర్వెల్ మోటర్ ను యువకులు ఏర్పాటుచేసి కాలనీ వాసులు పడుతున్న నీటి కష్టాల నుంచి గట్టెక్కించారు,జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలోని కొత్తగూడెం కాలనీలో బోర్ వెల్ మోటర్ చెడిపోయి కాలనీ వసూలు గత రెండు నెలలు గా నీటి కష్టాలు ఎదుర్కొంటున్నామని అధికారుల దృష్టికి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎవరూ కూడా పట్టించుకోలేదు అని గ్రామస్తులు వాపోయారు.ఈ విషయం తెలుసుకున్న ముదిగుంట గ్రామానికి చెందిన గుండా సురేష్ గౌడ్,ఆకుల రవికుమార్,జిల్లాల శ్రీకాంత్,దూగుట రాజశేఖర్ వారి సొంత ఖర్చులతో కొత్త మోటర్ బిగించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు పరిష్కార మార్గం చూపారు.కొత్తగూడెం కాలనీ వాసుల నీటి కష్టాలు తొలగిపోవడంతో యువకులకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయాన్ని త్వరగా వినియోగం లోకి తేవాలి

**మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయాన్ని త్వరగా వినియోగం లోకి తేవాలని పాస్ పోర్ట్ దర ఖాస్తు దారులు కోరుతున్నారు . ఈ కార్యాలయంను కొన్ని ఏళ్ల క్రితం మంచిర్యాల రైల్వే స్టేషన్ కు దగ్గర ప్రధాన తపాలా కార్యాలయముకు చెందిన ఒక చిన్న భవనంలో ఏర్పాటు చేసి పాస్ పోర్ట్ సేవలను కొనసాగిస్తున్నారు. కరీంనగర్ లేదా హైదరాబాద్ లో ఉన్న పాస్ పోర్టు కార్యాలయాలకు ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు, ప్రజలకు దూర భారం అయినందున మంచిర్యాలలో కూడా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఎంతోమంది పాస్ పోర్ట్ కోసం వచ్చి దరఖాస్తులు పెట్టి తీసుకుంటున్నారు. ఈ కార్యాలయం పాత పురాతన భవనం కావడంతో ప్రస్తుతం మరమ్మతులు కొనసాగుతున్నాయి. దాంతో కొన్ని రోజులుగా ప్రస్తుతం మంచిర్యాల రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న పాస్ పోర్ట్ కార్యాలయ సేవలను మొబైల్ వ్యాన్ లో ఈ సేవలను కొనసాగిస్తున్నారు. దాంతో పాస్ పోర్ట్ కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా మొబైల్ వ్యాన్ ఏర్పాటు చేశారు. వ్యాన్ లో కెమెరా ఇతర అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రతిరోజు దాదాపు 40 మందికి పైగా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించి అప్లై చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా వ్యాను వెనకాల వరుస క్రమంలో నిలబడడానికి ఇబ్బందులు కలిగాయి. అదేవిధంగా ప్రస్తుతం వానలు తగ్గి ఎండలు రావడంతో



ఎర్రటి ఎండలో పాస్ పోర్ట్ కోసం వాచే దరఖాస్తుదారులు ఎర్రటి ఎండలో నిలబడాల్సి వస్తుంది. ఇందులో పురుషులతో పాటు మహిళలు, కుటుంబ సభ్యులతో వచ్చి పాస్పోర్ట్ కు దరఖాస్తు చేసుకుంటున్నారు. కావున త్వరగా మరమ్మత్తులు చేసి ఆగదిలో పూర్తిస్థాయిలో సేవలు అందేల చూడాలని ప్రజలు, విద్యార్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



# కాగజ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సమీక్ష



కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి విడుదల చేసిన ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ మేరకు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం, ఈరోజు కాగజ్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కోట ప్రసాద్ గారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని ఓటరు జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో వెంటనే తెలియజేయాలని కోరారు. అభ్యంతరాలను 09-09-2025 లోగా పరిష్కరించి, తుది ఓటరు జాబితాను 10-09-2025 న ప్రదర్శించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంచిర్యాల జిల్లా యువ నాయకులు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంచిర్యాల జిల్లా యువ నాయకులు రఘునాథ్ వెరబెల్లి ని నియమించినట్లు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు సోమవారం ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనను నియమించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుకు రఘునాథ్ ధన్యవాదాలు తెలిపారు. బిజెపి అధ్యక్షుడు ఏం రామచంద్రరావు ప్రకటించిన బీజేపీ తెలంగాణ జాబితా...... జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఏం రామచంద్రరావు నియమించిన బీజేపీ తెలంగాణ జాబితాను విడుదల చెశారు . ప్రకటించిన బీజేపీ తెలంగాణ జాబితా వివరాల రకారం ఉపాధ్యక్షులుగా డాక్టర్ బుర్ర నర్సయ్య గౌడ్, డాక్టర్ కోసం వెంకటేశ్వర్ యాదవ్, బండారి శాంతి కుమార్ , శ్రీమతి ఎమ్. జయశ్రీ, శ్రీమతి కొల్లి మాధవి, డాక్టర్ జరుపులవసు గోపి, రఘునాధరావు ఎర్రవెల్లి , బండ కార్తిక రెడ్డి. అలాగే ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, టి వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లు. కార్యదర్శులుగా ఓ శ్రీనివాసరెడ్డి, కొప్పు భాష, భరత్ ప్రసాద్,



శ్రీమతి బండారు విజయలక్ష్మి, శ్రీమతి స్రవంతి రెడ్డి, శ్రీమతి కరణం ప్రణీత, బద్దం మహిపాల్ రెడ్డి, డాక్టర్ టి రవికుమార్, వాసుదేవ్, జాయింట్ కోశాధికారిగా విజయ్ సురాణా జైన్ , చీఫ్ స్పోక్స్ పర్సన్ గా ఎన్ వి సుభాష్ లను తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఏం రామచంద్రరావు నియమించారు.

# హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నిక

జన్నారం,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి)



జన్నారం మండల హిందూ వాహిని నూతన కమిటీ ని సోమవారం రోజున మంచిర్యాల జిల్లా సంయోజక్ గణేష్,సహ సంయోజక్ దండవేణి శ్రీధర్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సంయోజక్ గా చెరుకు ప్రణయ్ కుమార్, సహ సంయోజక్ గా రంగు రాకేష్ గౌడ్, కస్తూలాపూర్ నరేష్,మండల యువ విభాగం కు లావుడ్య అఖిల్, గొల్లపల్లి దేవేందర్, మండల విధి విభాగానికి శ్రావణ్ ,గూడ గంగాధర్ మండల సమాచార సేకరణకు శెట్టిపల్లి రాజన్న, కుడిమెత మధుకర్, మండల సంపర్కులుగా పందిరి మనీష్, సాయి సంజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి మండల అధ్యక్షుడు అత్తె రఘు, నల్లపు కృష్ణ ,సందేవేని పవన్,బూరగడ్డ జగన్ ,సాయి మల్లు, అన్వేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# యూనియన్ బ్యాంక్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మేనేజర్.



జన్నారం,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి)

జన్నారం మండల కేంద్రంలో రమేష్ జిరాక్స్ అండ్ ఆన్లైన్ సర్వీస్ సెంటర్ లో యూనియన్ బ్యాంక్ సేవా కేంద్రాన్ని(%జ్రూ%) సోమవారం రోజున యూనియన్ బ్యాంక్ మేనేజర్ సచిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ సచిన్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో సేవా కేంద్రాన్ని ప్రారంభించామన్నారు, యూనియన్ బ్యాంక్ సేవా కేంద్రంలో చిన్న చిన్న లావాదేవీలతో పాటు,%ూవీజీజీద్/ూమీూద్% ఇంకా పలు రకాల సేవలు యూనియన్ బ్యాంక్ సేవ కేంద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు,ఇట్టి అవకాశాన్ని యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అసెంబ్లీ నియోజకవర్గంలో క్యాంపు కార్యాలయాల వద్ద ఎమ్మెల్యేల కు జాతీయ మాల మహానాడు నాయకుల వినతి పత్రాలు

మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో క్యాంపు కార్యాలయాల వద్ద ఎమ్మెల్యేల కు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్ నాయకత్వంలో మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జి గరిసె రామస్వామి. బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మేడ సమ్మయ్య. చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి శీలం వెంకటేష్ గార్ల ఆధ్వర్యంలో ఇచ్చారు . చెన్నూర్ ఎమ్మెల్యే ,మంత్రి వివేక్ వెంకటస్వామి . మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లకు క్యాంప్ కార్యాలయాల వద్ద వారి వ్యక్తిగత పీఏలకు జి.ఓ 99 రోస్టర్ విధానం రద్దు చేయాలని వినతిపత్రం ఇచ్చారు .ఇ.ఓ 99 రోస్టర్ విధానం ద్వారా మాల సామాజిక వర్గం, మిగతా 26 కులాలకు



గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం జరుగుతుందని. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై పరిశీలన చేసి ఎస్సి 26 ఉపకులాల తో పాటు మాల సామాజిక వర్గానికి న్యాయం చేకూరి విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క శ్రీనివాస్. రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల నర్సింగ్. జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య. పట్టణ అధ్యక్షులు దాసరి రామన్న. పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడం శ్రీనివాస్. మంచిర్యాల యూత్ నియోజకవర్గ అధ్యక్షులు కాటం రాజు ,మేడ రాజన్న. చిలుకయ్య.పట్టణ అధికార ప్రతినిధి బండ రవి లు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్.

జన్నారం,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన 108 అంబులెన్స్ ను సోమవారం రోజున జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరు, అవసరమైన వైద్య సదుపాయాలు, రోగి రికార్డులు, అంబులెన్స్‌లోని శుభ్రత ఇతర పరికరాలు ఏ విధంగా ఉన్నాయని తనిఖీ చేశారు . తనిఖీ అనంతరం ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ మాట్లాడుతూ అంబులెన్స్ కు ఫోన్ వచ్చిన వెంటనే జన్నారం మండలంలో అన్ని గ్రామాలకు అంబులెన్స్ 15 నిమిషాల్లో వెళ్తున్నదని,వెంటనే వారిని సమీపంలో ఉన్న ఆస్పత్రి లో చేర్పిస్తున్న 108,102 సిబ్బందిని అభినందించారు. నెలకు 150 కేసులు చేస్తూ, అందులో అంబులెన్సులో డెలివరీలు కూడా చేస్తున్నామని, అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే మా అంబులెన్స్ సిబ్బంది స్పందించి వాళ్లను అంబులెన్స్ లో చికిత్స చేస్తూ ప్రాణదాతలు గా నిలుస్తున్నారని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎం టి కిషన్,రమేష్,పైలట్ రఫీక్,గంగాధర్ ,రవి లు పాల్గొన్నారు

# పదోన్నతి పొందిన సెక్షన్ అధికారికి సన్మానం

జన్నారం,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి)

అటవీశాఖ లో బీట్ అధికారిగా విధులు నిర్వర్తిస్తు ఫారెస్టు సెక్షన్ అధికారిగా పదోన్నతి పొందిన భోజ్యా నాయక్ ను సోమవారం రోజున బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.దాదాపు పది సంవత్సరాలు పైగా బీట్ అధికారిగా విధులు నిర్వహించిన బంజారా బిడ్డ భోజ్యా నాయక్ సెక్షన్ అధికారిగా పదోన్నతి పొందడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు సందేశ్ నాయక్ దశరథ్ నాయక్ రవి నాయక్ మనోజ్ నాయక్ రాములు నాయక్ రాజు నాయక్ గోవింద నాయక్ భీమ్లాల్ నాయక్ సుధాకర్ నాయక్ మాన్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మార్వో ని సన్మానించిన తుడుం దెబ్బ నాయకులు



కాసిపేట సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)

కాసిపేట మండలానికి ఇటీవల బదిలీపై వచ్చిన డి. సునీల్ కుమార్ నీ తుడుందెబ్బ ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా కాసిపేట మండలం ఏజెన్సీ ప్రాంతమని ఇక్కడి ఆదివాసి ప్రజల సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడ జంగు తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్, పెంద్రం హన్మంతు తుడుందెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు, సంద్రా భూమయ్య తుడుందెబ్బ మండల అద్యక్షుడు, కుర్సెంగ తిరుపతి ప్రదాన కార్యదర్శి, సెడ్మాకి రాద తుడుందెబ్బమండల మహిళ అద్యక్షుడు, కొడప భీంరావ్ ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల వాటను ప్రకటించాలి - బి.ఎమ్.ఎస్

మందమర్రి, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):

పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా భారతీయ మజ్దూర్ సంఘ్ బి.ఎం.ఎస్ అధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఎం.ఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి యొక్క లాభాల వాటను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం (2024-2025) సంవత్సరానికి గాను ఐదు వేల కోట్ల టర్నో ఓవర్ గడిచిందని తెలిపారు. మే నెలలో రావాల్సిన లాభాల వాటాను ఇంతవరకు ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే లాభాల వాటాను ప్రకటించి 40% శాతం సింగరేణి కార్మికులకు అందజేయాలని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా సింగరేణికి రావాల్సిన విద్యుత్ బకాయిలు సుమారుగా నలభై మూడు వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వము సింగరేణికి రావాల్సిన బకాయిల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ బకాయిల విడుదల వల్ల సింగరేణి నూతన గనులు తీసుకునే అవకాశం ఉందని, సింగరేణి కార్మికుల సంక్షేమానికి, నూతన సింగరేణి క్వార్టర్స్ నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సింగరేణి కార్మికుల యొక్క అలవెన్స్ ల పై ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్ తో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల కోసం కోలిండియాలో అవలంబిస్తున్న హై పవర్ కమిటీ వేతనాలు పనేండు వందల ఏనాభై మూడు రూపాయలు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ అందజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని కనీస వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. సింగరేణి కార్మికుల ఆరోగ్య సంక్షేమానికై సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం జరగాలని సింగరేణి కార్మికులందరికీ అందుబాటులో ఉండే విధంగా వరంగల్ ప్రాంతంలో నిర్మాణం చేపట్టాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు. 12వ తేదీన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. శ్రీనివాస రాజు, డి. రమేష్, జి.వై. ప్రదీప్ కుమార్, రాజ్ కుమార్, వేణుగోపాల్, అనిరుధ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు...



# బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రఘునాథ్ వెరబెల్లి నియామకం పై బీజేపీ సంబరాలు







మంచిర్యాల ,8,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రఘునాథ్ వెరబెల్లి నియామకం అయిన సందర్భంగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సంబురాలు జరుపుకున్నారు .బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బీజేపీ మంచిర్యాల జిల్లా యువ నాయకులు రఘునాథ్ వెరబెల్లి నియామకం అయినందున బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం జరిగింది. బీజేపీ పార్టీకి రఘునాథ్ చేసిన సేవలు గుర్తించి జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ రఘునాథ్ కు ఉన్నత పదవి ఇచ్చిందని నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. రఘునాథ్ నాయకత్వంలో త్వరలో జరిగే స్థానాల సంస్థల ఎన్నికల్లో , 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజుల ముకేశ్ గౌడ్, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, పబ్బతానేని కమలాకర్ రావు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణ మూర్తి, బియ్యాల సతీష్ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రే చక్రవర్తి, రంగా శ్రీశైలం, ముదాం మల్లేష్, మల్యాల శ్రీనివాస్, వైద్య శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ,జడ్పిటిసి ఓటర్ లిస్ట్,పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణ కొరకు అన్ని రాజకీయ ప్రతినిధులకు సమీక్ష సమావేశం

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి న్యూస్:౹

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని మండల అభి వృద్ధి అధికారి కార్యాల యంలో ఎంపీటీసీ, జడ్పి టిసి ఓటర్ లిస్టు, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల శివకరణ కొరకు వివిధ పార్టీల రాజకీయ నాయకు లకు ఎంపీడీఓ పి.సత్యనా రాయణ అధ్యక్షతన ఏర్పా టు చేసిన సమీక్ష సమావే శానికి పాల్గొన్న ప్రజా ప్రతి నిధులు అనంతరం మండ ల అభివృద్ధి అధికారి,పి. సత్యనారాయణ మాట్లా డుతూ! తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్, సీఈఓ ఆదేశాల మేరకు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులకు ఎంపీటీసీ జడ్పిటిసి ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు ఉన్నచో వెంటనే తెలియజేయాల ని అన్నారు.అభ్యంతరా లను స్వీకరించి ఈనెల 9వ తేదీ:మంగళ వారం రోజున పరిష్కరించి 10వ తేదీ రోజున ప్రదర్శించనున్నట్లు ఎంపీడీవో.సత్యనారా యణ తెలిపారు.



# యూనియన్ పోరాట ఫలితం సింగరేణి క్రీడాకారులకు దుస్తులు, కిట్లు.



మందమర్రి , సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):

మందమర్రి సింగరేణి క్రీడాకారులకు క్రీడా దుస్తులు, కిట్లు కేటాయించడం తమ పోరాట ఫలితమని ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు. గత రెండేళ్లుగా నిలిచిపోయిన క్రీడా కిట్ల పంపిణీ, జూలైలో యూనియన్ వినతిపత్రం ఇచ్చిన తర్వాత మళ్లీ ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, నాయకులు వై.సత్యనారాయణ, బాపు, ఆంజనేయులు, సాంబయ్య, నక్కబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు కాసిపేట తెలంగాణ మోడల్ స్కూల్ కాసిపేట విద్యార్థి ఎంపిక

కాసిపేట సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)

కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కి చెందిన 8వ తరగతి విద్యార్థి జక్కుల అశ్విన్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 44వ సబ్ జూనియర్ బాలబాలికల బాల్ బాడ్మింటన్ పోటీల్లో అండర్-14 విభాగంలో ఈనెల 7వ తేదీ తేది: ఆదివారం సింగరేణి హైస్కూల్ గోలేటి లో నిర్వహించిన పోటిలో పాల్గొన్న జక్కుల అశ్విన్ అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది అని ఈ పోటీలకు ఎంపికైనా విద్యార్థి జనగామ జిల్లా కూనూర్ నందు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనా విద్యార్థి జక్కుల అశ్విన్ ను ప్రిన్సిపాల్, వ్యాయమ ఉపాధ్యాయుడు పి. శ్రీనివాస్ గౌడ్, పాఠశాల సిబ్బంది అభినందించారు. అదేవిధంగా ఇటీవల అదిలాబాద్ జిల్లా కుంగ్ ఫూ అసోసియేషన్ మందమర్రి లోని సి.ఐ.ఎస్.ఎఫ్. బరాక్స్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 2వ ఓపెన్ కుంఫు కరాటే చాంపియన్షిప్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన యం.అశ్విత, పి.నేహ, ఆర్.మనస్విని, రజత పతకం సాధించిన బి.సింధు, ఎస్.కీర్తన, బి.అక్షర, రజత పతకం సాధించిన బి.హన్షిత, కే.లౌక్య శ్రీ లను, కరాటే మాస్టర్ కే.రవిని ప్రిన్సిపాల్, పీడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.



# కాసిపేట 1 వ గనిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్



**కాసిపేట సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)**

కాసిపేట ఒకటవ గని పై సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుర్తింపు సంఘం (ఎఐటియుసి) వేజ్ బోర్డు సభ్యులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం మొత్తం లాభాలను ప్రకటించి 35 శాతం లాభాల వాటా కార్మికులకు ఇవ్వాలని అన్నారు. సిఎండి తో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ లో సొంతింటి పథకం అమలు చేయాలని తెలియజేయడం జరిగింది అని అన్నారు దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ కార్మికులకు కావలసిన భూమిని ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు యాజమాన్యం చెల్లించాలన్నారు. సింగరేణిలో అధికారులు పోలిండ్యా లో కార్మికులందరికీ తీసుకున్నప్పుడు సింగరేణిలో కార్మికుల కూడా ఇవ్వాలని తెలియజేయడం జరిగిందని అనేక రకాల కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో సమావేశమై ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ కార్మికుల హామీలను అమలు పరచడంలో కార్యవర్గం ముందుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్ అలీ సెంట్రల్ సెక్రెటరీ దాగం మల్లేష్ బ్రాంచ్ కార్యదర్శి బ్రాంచి ఇంచార్జి చిప్ప నరసయ్య మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సాలేంద్ర సత్యనారాయణ అధ్యక్షులు మీను లక్ష్మీనారాయణ, బ్రాంచ్ ఆఫీస్ బేరర్ ఎస్ నాగేశ్వరరావు అసిస్టెంట్ సహాయ కార్యదర్శి వి రాజేందర్, చౌడ లింగయ్య, రఘురాం బాల్రెడ్డి ఆడే రవీందర్ గణేష్ మెకానికల్ సూపర్వైజర్, అప్పారావు పాల్గొన్నారు.

# ప్రజా వాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణి కి 68 దరఖాస్తులు**

**ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)
ప్రజావాణిలో వచ్చే దరఖాస్తు లను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా ఆదేశించారు.
ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివి ధ మండలాల నుంచి వచ్చిన ఆర్జీదారుల నుండి అర్జీలను ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర, ఆ ర్డీవో స్రవంతి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల కు సంబంధించిన 68 దరఖా స్తులు వచ్చాయని, సంబధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలు జిల్లా అధికారులు, ఏఓ వర్ణ , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు సి ద్ధం చేసుకుంటున్న అధికారు లు

**పత్తి దిగుబడి అంచనా వేసేం దుకు ప్రత్యేక కమిటీ**

**అధికారులు రైతులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)**

ఈసారి మార్కెట్లోకి పత్తి దిగు బడి తొందర్లోనే రానున్న దృ ష్ట్యా అధికారులు పత్తి కొను గోళ్లకు ఏర్పాట్లను సిద్ధం చేసు కుంటున్నారు. గత కొంతకాలంగా విస్తారంగా జిల్లా లో వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ఈసారి పత్తి దిగుబడి తొందర లోనే వచ్చే



అవకాశాలు ఉన్నా యి. పత్తి కొనుగోళ్ల సమయం లో రైతులు, వ్యాపారులు ఎ లాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా ఇప్పటినుండి అధికా రులు కొనుగోళ్ల ఇబ్బందులు తొలగించడానికి ఏర్పాట్లలో ని మగ్నమయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అధి కా రులు, రైతులతో ప్రత్యేక స మావేశం ఏర్పాటు చేశారు.
పత్తి దిగుబడి అంచనా కోసం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు పై చర్చించారు. పత్తి మార్కె టింగ్ సీజన్ 2025-26 కోసం జిల్లా సగటు దిగుబడిని ఖచ్చి తంగా అంచనా వేయడం కో సం ఆదిలాబాద్ జిల్లా వ్యవసా య మార్కెట్ కమిటీ ఆధ్వర్యం లో జిల్లా స్థాయి కమిటీ తో సోమవారం క్యాంప్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు.

ఈ కమిటీ ద్వారా సేకరించిన డేటా ఆధారంగా పత్తి సేకరణ సాఫ్ట్‌వేర్‌లో ఎం ఎస్ పి (తక్కు వ ధర హామీ) ప్రక్రియను ప్రారం భించేందుకు కావలసిన ఆధా రి త సమాచారం కాటన్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కి అందించబడుతుంది.
కమిటీలో ఉన్నవారు:
జిల్లా కలెక్టర్ %-% కమిటీ చైర్‌పర్సన్
జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్, సిపిఓ ,ఏడి మార్కె టింగ్ సభ్యులు పత్తి మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం జిల్లా సగటు



పత్తి దిగుబడి ని ఖచ్చితంగా అంచనా వేసేందుకు ఆదిలా బాద్ జిల్లాలో జిల్లా స్థాయి క మిటీని ఏర్పాటు చేసిన సంద ర్భం లో ఈ కమిటీని తెలంగా ణ రాష్ట్ర వ్యవసాయ మార్కె టింగ్ డైరెక్టర్, హైదరాబాద్ వారి సూచనల మేరకు ఏర్పా టు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.
కమిటీ బాధ్యతలు:
2025-26 పత్తి సీజన్‌లో విత్తి న విస్తీర్ణం, అంచనా దిగుబడి, ఉత్పత్తి వివరాలను మండలా ల వారీగా సేకరించడం.రైతులు, ఎఫ్ పిఓలు, వ్యవ సాయ నిపుణులు, పంట కోత ప్రయోగాలు ద్వారా వాస్తవిక అంచనాకు రావడం.భారత ప్రభుత్వ మార్గదర్శకా లకు అనుగుణంగా జిల్లా సగ టు దిగుబడిని క్వింటాళ్లలో లె క్కించడం.అసాధారణ కేసులు పరిశీలించి, ధృవీకరించడం.రాష్ట్ర స్థాయికి 20 సెప్టెంబర్ 2025లోపు ధృవీకరించిన ని వేదిక సమర్పించడం. ఈ కమిటీ ఏర్పాటు ద్వారా పత్తి దిగుబడిపై ఖచ్చితమైన అంచ నా చేయబడతుంది. ఇది కాట న్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా ఎం ఎస్ పి (లాభదాయక ధర) ప్రక్రియలు ప్రారంభించడానికి కీలకంగా ఉ పయోగపడుతుంది. జిల్లా వ్య వసాయ అధికారి సభ్య- కన్వీ నర్‌గా వ్యవహరిస్తారని, అవ సరమైన డేటా, సమావేశాలు సంప్రదింపుల నిర్వహణ బా ధ్యత తీసుకుంటారు.ఈ కమి టీ నిర్ణయాలు, అభివృద్ధి చర్య లు జిల్లా రైతు సమాజానికి ప్రత్యక్షంగా లాభదాయకం కానున్నాయి.ఈ సమావేశం లో సంబధిత అధికారులు, రైతులు ఉన్నారు.

# బోథ్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

**బొందిడి గ్రామ కాంగ్రెస్ నాయ కులు బీఆర్ఎస్ లో చేరిక**

**మాటల కాంగ్రెస్ కంటే చేతల బీఆర్ఎస్ లో ఉంటేనే అభివృ ద్ధి సాధ్యం**

**కష్టం అని తెలిసిన వెంటనే వా ళుతున్న ఎమ్మెల్యే అనిల్ అన్న తో అడుగులేస్తాం**

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 8, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా నెరడిగొండ మండలంలోని బొందిడి గ్రామా నికి చెందిన కాంగ్రెస్ నాయకు లు గుగ్లోత్ సునీల్, ఆడే రాం కి షన్, ఆడే రోహిదాస్, ఆడే అర వింద్, జాదవ్ సురేందర్, రాథో డ్ అన్వేష్ లతో పాటు పలువు రు సోమవారం కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీ ఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి నాయకులకు పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా చేరి న



నాయకులు మాట్లాడుతూ మాటల కాంగ్రెస్ అభివృద్ధి చే యదని గ్రహించి చేతల బీఆర్ ఎస్ పార్టీ ఏ ఎప్పటికైనా తెచ్చి న తెలంగాణ రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడుపుతుందని తెలుసుకొని ఎలాంటి కాలమై న ఏ సమయమైన ప్రజలు క ష్టాల్లో ఉన్నారు అని తెలిస్తే వా రి దగ్గర వాళుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో నడవాలని నిర్ణయించుకునే బీఆర్ఎస్ పా ర్టీలో చేరమన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడే కైలాష్, ఆత్మారం, సాయి కుమార్, సుభాష్, ఆర్ పి, ఆడే నరేందర్, గణేష్, ఆడే కరణ్, జాదవ్ నరేందర్, ధర్మ తదిత రులు ఉన్నారు.

